THE ANDHRA PATRIKA-MADRAS

వంశధార ప్రాజెక్టు స్థలం: పబ్లిక్ వర్క్స్ మంత్రి రంగారెడ్డిగారి పరిశీలన

—3 వ పేజీ

ఆంధ్రపత్రిక

ప్రజా స్వల్పవేతనాల ప్రభుత్వోద్యోగుల లు పేనంలో ముఖ్యమంత్రి రాజాజీ హిత

—2 వ పేజీ

318357

Regd. No. M. 1118 సంపుటం 39. సంచిక 197 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 20-10-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

పశ్చిమ బెంగాల్ కాందిశీక సమస్యపై నెహ్రూ శ్రద్ధ పరిశీలన

రాష్ట్రమంత్రులతో, ప్రముఖనాయకులతో సీఘ్ర సమాలోచనలు: సమస్య పరిష్కారం కాగలదని ప్రధాని ఆశాభావం

1,25 వేలమంది వచ్చినట్లు ప్రభుత్వ నివేదిక

కలకత్తా, అక్టోబరు 18: భారతప్రధాని నెహ్రూకు పశ్చిమబెంగాలు ప్రభుత్వం తాము ఎదుర్కొనవలసి వచ్చిన కాందిశీక సమస్యపై ప్రత్యేక విజ్ఞప్తిని అందజేస్తూ ఇప్పటివరకూ గత నాల్గువారాలలో (సెప్టెంబరు 21 మొదలు) 1,25,000 మందికి పైగా కాందిశీకులు తూర్పు బెంగాలు నుంచి వచ్చి తమపై పడినట్లు తెలియజేసింది వీరిలో దాదాపు 50 వేల మందికి ప్రభుత్వ శిబిరాలలో ఆశ్రయం చూపించినట్లు కూడా ఈ విజ్ఞాపనలో వివరించారు. మిగతావారికి ఆశ్రయం చూపే విషయంలో ఇరుగుపొరుగు రాష్ట్రాలు కూడా కొంత భారాన్ని స్వీకరించి సహాయపడవలసివుంటుందని పశ్చిమబెంగాలు ప్రభుత్వం అర్థించింది.

ప్రధాని నెహ్రూ ఈ విజ్ఞప్తిని సావధానంగా విని సుముఖభావాన్ని వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

బెంగాలు కాందిశీక సమస్యనుగురించి స్థానికాధికారులతోను తిదితిరులతోను స్వయంగా సంప్రతింపులు జరిపి, ఈ సమస్యను పరిష్కరించే మార్గాలు ఆలోచించ గలందులకై భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఈ అపరాహ్నం యిచ్చటికి వచ్చాడు. రాజభవనంలో ఆతను పెట్టింది లంగాయితు పండిట్ నెహ్రూ ఒక నిముషమేవాల్గొంతి తీసుకోకుండా ఈ కాందిశీక సమస్యను గురించి మంత్రులతో వే 4-0 ప్రభుత్వ ఉద్యోగులతో వేకాదు రాజకీయ నాయకులూ, పాత్రికేయ సేవకులు, పత్రికా సంపాదకులు ఈ అందరితోను ఎడతెగకుండా సంప్రతింపులు గరుపుతూ వచ్చారు.

సాయంత్రం ఒక గంటసేపుమాత్రం ఎల్లాగో తీరుబడి చేసుకొని నెహ్రూ రాజభవనంనుంచి కాంగ్రెస్ భవనానికి తిరలి వెళ్ళారు. అక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో కొద్దిసేపు ఉపన్యాసంచేసి శ్రీవాత్సవ మళ్ళీ రాజభవనానికి వెళ్ళి పోయారు. పండిట్ నెహ్రూ రేపు ఉదయం ఇక్కడనుంచి అస్సాంకు బయలుదేరి వెళ్తారు.

రాజభవనంలో పండిట్ నెహ్రూతో ఈవేళ పశ్చిమ బెంగాలు పునరావాస శాఖా మంత్రి శ్రీమతి రేణుకా రాయ్ ఆర్థిక ఆహార శాఖా మంత్రి పి. సి. సేన్, కార్మిక హోంశాఖ మంత్రి కె. ఆర్. అహ్మద్ వీరు మున్నుగుగా సమావేశం అయినవారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ మంత్రి శ్రీ వి. సి. శుక్ల, ఇతర స్టేట్ మంత్రులు డిప్యూటీ మంత్రులూకూడ పాల్గొన్నారు.

కాందిశీకుల సమస్యలు గురించి పశ్చిమ బెంగాలు ప్రభుత్వం పండిట్ నెహ్రూకు ఒక నివేదికను సమర్పించింది. తనివేదికలోని అంశాలే ప్రాతిపదికగా పండిట్ నెహ్రూ రాష్ట్రమంత్రులతో చర్చలు సాగించాడు మొత్తంమీద పండిట్ నెహ్రూ ఈ నివేదికను సుముఖంగానే స్వీకరించినట్లు తెలుస్తున్నది.

దేశం విభక్తమైన దగ్గర్నుంచే ఇప్పటివరకూ పశ్చిమ బెంగాలుకు 25 లక్షలమందికిపైగా కాందిశీకులు వలస వచ్చినట్లున్నూ, వారిలో 14 లక్షల మందికి ప్రభుత్వం పునరావాసం కల్పించినట్లున్నూ నివేదికలో పేర్కొనబడింది. కాగా, ఇక మిగిలిన వారి సంగతి చూచే బాధ్యత పశ్చిమబెంగాలు వహించలేదనీ పరిసర రాష్ట్రాలకుగాని మరెక్కడికైనాగాని వారిని పంపించే కేంద్రప్రభుత్వమే వారికి ఏదైనా బాధ్యతకు తెరువు చూపించాలనీ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

అండమాన్ దీవులలో సుమారు 5000 మంది కాందిశీకులకు పునరావాసం కల్పించబడుతోంది. ఈకాందిశీకులు పాకిస్థాన్ దేశంలో ఏంకష్టాలు పడుతున్నదీ విచారించి సహాయం చేయడానికిన్నీ, కొత్తగా వచ్చి వారికి ధైర్యం కల్గించడానికిన్నీ కొంతమంది హామీపత్ర సేవకులను అక్కడికి పంపించాలని శ్రీమతి రేణుకారాయ్ సూచించింది పండిట్ నెహ్రూ ఆయనూచిన అన్నిటినీ శ్రద్ధగానివినిపాటిసాధ్యాసాధ్య

(2 వ పేజీ చూడుడు)

పండిత నెహ్రూ అస్సాం పర్యటన

గౌహాటీ, అక్టోబరు 19: భారతప్రధాని పండిత నెహ్రూ నేటి ఉదయం 10 40 గంటలకు కలకత్తానుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు. అస్సాం గవర్నర్ జాలత్ రాం, ముఖ్యమంత్రి బిమేధీ తిదితిర ప్రముఖులు స్వాగతమిచ్చారు.

పండిత నెహ్రూ, ఆయన కుమార్తె ఇందిరాగాంధీ, గవర్నర్ జాలత్ రాం, ముఖ్యమంత్రి కలిసి టీ ఫ్ కాగుల్లో రాష్ట్ర రాజధాని షిల్లాంగుకు వెళ్లారు భాషీ జయంతియా కొండల్లో ఉన్న షిల్లాంగ్ నుంచి వారం రోజులపాటు నెహ్రూ బృందం అస్సాం కొండజాతి ప్రాంతాల్లో పర్యటన జరుపుతారు.

పశ్చిమ బెంగాల్ కృషి: నెహ్రూ ప్రశంస

కలకత్తా, అక్టోబరు 19: "శరణాగత సమస్య అందరికీ అదుర్దా కలిగిస్తున్నది. ఇది సహజమే. ఈ సమస్య భారత ప్రభుత్వానికిగూడా అదుర్దా కలిగిస్తున్నది. అందరము కలిసి పనిచేయడంవల్ల క్రమేపి మనం ఈ సమస్యను పరిష్కరించగలుగుతాము నిస్సంశయము" అని ప్రధాని నెహ్రూ నేటి ఉదయం యు పీ. ఐ విలేఖరితో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ సందర్భమున వారు ఇంకా యీలా అన్నారు ఈ అదుర్దా ఉద్రేకంగామారి మనకు దృష్టిమాంద్యం కలిగించగూడదు; విశాలమైన లక్ష్యాలను మనం మరిచిపోయేటట్లు చేయగూడదు. శరణాగతులకు సహాయంచేసే సమస్య, వారిని పునరుద్ధరించే సమస్య సంకుచిత రాజకీయ సమస్యలు కావు. ఈ సమస్యలు పరిష్కరించడంలో అందరు ఏకంకావాలి. ప్రపంచము, భారతదేశము అనేక విషమ సమస్యల కిరుగొర్కొంటున్నవి. ఈ సమస్యలు చాలా గొప్ప సమస్యలుగా కనిపిస్తవి.

(2 వ పేజీ చూడుడు)

అరిచే కుక్కలూ కరుస్తాయ్...!

అనేకమంది ముస్లిములు, టెక్నీషియన్లు, ఇతర నిపుణులు తూర్పు పాకిస్థాన్‌నుంచి భారత దేశానికి వలస బయలుదేరారని వార్త. —నేషనల్ హెరాల్డ్ సౌజన్యంతో.

ప్యాసుపోర్టుపద్ధతి అమలుపై పాకిస్థాన్ అసత్య కల్పనలు

భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, అక్టోబరు 18: పాసుపోర్టు పద్ధతిని ఒక నెల రోజులపాటు వాయిదావేయాలని తాము ఎందుకు కోరిందీ వివరిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వం అక్టోబరు 17 వ తేదీన చేసిన ప్రకటన ఆద్యంతం అసత్యకల్పనలతో కూడినదిగా భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకడు ఈవేళ వ్యాఖ్యానించాడు.

ఈప్రకటనలో ఈక్రింది ఆరోపణలు చేయబడినై-ఒకటి, ఇండియా నుంచి తమకు వలసినన్ని విసాలు అందలేదని. రెండు, పాసుపోర్టులపద్ధతి ఖచ్చితంగా 15 వ తేదీనుంచే అమలు జరుపుతామని పాకిస్థాన్ ప్రభుత్వానికి తగినంత ముందుగా తెలియజేయలేదని

మూడు, కరాచీలోని భారతీయ హైకమిషనరు లేదా డిప్యూటీ హైకమిషనరు పాసుపోర్టులపద్ధతి వాయిదా పడినచ్చునని ఫోన్‌లో పాకిస్థాన్ ప్రభుత్వోద్యోగికి ఎరిగిలో చెప్పాడని ఇందులో మొదటిఆరోపణ కేవలం యదార్థ విరుద్ధం. మేముపంపిన విసా ఫారాన్లు చాలనీ, యికపంపబడ్డనీపాకిస్థాన్ ప్రభుత్వమే కొన్నిరోజుల క్రిందట మాకు ఉత్తరం వ్రాసింది. పోతే పాకిస్థాన్ ప్రభుత్వం మేము కోరిన కొద్దివిసాఫారాన్లు కూడా మాకు సప్లయి చేయలేక పోయింది.

ఇక రెండవఆరోపణ అక్టోబరు 14వ తేదీన మధ్యాహ్నం సుమారు ఒంటి గంటవేళ ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనరుకు భారతప్రధాని పండిట్ నెహ్రూ పాసుపోర్టులపద్ధతిని రాత్రినుంచి అమలు జరుపబోతున్నట్లు స్వయంగా తెలియజేశారు

మూడు. పాసుపోర్టులపద్ధతి వాయిదావేయబడుతుందని మొదట్లో భారతీయ హైకమిషనర్‌చే చెప్పినట్లుగానూ నేను నెప్పలేదని ఆయన ప్రకటంచేసేవరకి, డిప్యూటీ హైకమిషనరు చెప్పినట్లుగానూ పాకిస్థాన్ ప్రభుత్వము ఆరోపించింది.

యూరప్ రక్షణ వ్యవస్థ

ఫ్రెంచి రాడికల్ నాయకుల విమర్శ

లోండ్రా, అక్టోబరు 18: ఫ్రెంచి మాజీప్రధాని డలడీర్, పార్లమెంటు అధ్యక్షుడు హెరియట్ నేడిక్కడ ఫ్రెంచి రాడికల్ పార్టీ కాంగ్రెసులో యూరప్ రక్షణ వ్యవస్థను తీవ్రంగా విమర్శించారు. తూర్పు ఒప్పందంలోగడఉన్న మిత్రత్వాలను కూలదోసి జర్మనీ పునరాయుధధారణకు తోడ్పడుతున్నదని వారు నిరసించారు.

ఈవాయకుల ప్రసంగాన్ని చూసిన మీదట ఫ్రెంచి రాడికల్ పార్టీ ఈ ఒప్పందాన్ని బలపరచటం అసాధ్యమే అనిపిస్తుంది.

హెరియట్ పార్లమెంటు అధ్యక్షుడయినందువల్ల, ఒప్పందాన్ని ధృవపరుస్తూ ప్రభుత్వం ప్రతిపాదించే బిల్లు నెగటంకూడా కష్టమేనని భావించబడుతున్నది.

ఇండియాకు అమెరికా సహాయం

ఐసెన్‌హోవర్ వైఖరి

న్యూయార్కు, అక్టోబరు 19:— "ఇండియా, ఇజ్రేల్ పాకిస్థాన్ మొదలైన దేశాలు శాంతికి స్వాతంత్ర్యానికి పెట్టని కోటలు కావాలి; ఆ దేశాల స్వయంకృషికి అమెరికా సహాయం తోడుగా, అని తమ ఉదాత్త లక్ష్యాలను అందుకోగలవని ఆశిస్తున్నాము." అని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జనరల్ ఐసెన్‌హోవర్ ఇండియా లీగ్ ఆఫ్ అమెరికాకు వ్రాసిన లేఖబహిరంగ ఈవేళ ప్రకటించబడింది. ఇండియాకు అమెరికా సహాయం చేయటం విషయమై మీ అభిప్రాయం ఏమిటి అన్న ప్రశ్నకు ఆయన ఈ పైవిధంగా జవాబిచ్చారు.

కమ్యూనిస్టుపరతులపైకొరియా యుద్ధాన్ని అంతం చేయాలి

సమితి సమావేశంలో రష్యా ప్రతిపాదన: ప్రపంచశాంతికి సప్తాంశ ప్రణాళిక

న్యూయార్కు, అక్టో 18. కమ్యూనిస్టుల షరతులపై కొరియా యుద్ధాన్ని అంతం చేయాలనే సూచనతో సహా 7 అంశాలుకల శాంతిసూచనను నేడు రష్యా ఐక్యరాజ్య సమితిలో ప్రతిపాదించింది. ఈ ప్రణాళికి నిన్న పోలెండు చేసిన ప్రతిపాదనలను పోలి వున్నది.

అంతర్జాతీయ ఆచారాలనుపరించి కొరియన్ యుద్ధఖైదీలందరికీ తిరిగి యిచ్చివేయాలి. కొరియానుంచి విదేశీయ సైన్యాలన్నిటిని ఉపసంహరించుకోవాలి అణ్వస్త్రాల ఆయుధబలములో 1/3 తగ్గించాలి. అణ్వస్త్రాలను సంపూర్ణంగా నిషేధించాలి. ఈ నిషేధాన్ని అమలుచేసేటందుకు అంతర్జాతీయ సంస్థను యేర్పరచాలి క్రిమియుద్ధాన్ని నిషేధించే జనీవా ఒప్పందాన్ని అన్నిరాజ్యాలు తూ, చా తప్పకుండా అనుసరించాలి 5 అణ్వస్త్రాల శాంతి ఒప్పందం చేసుకోవాలి అని ఈ ప్రణాళిక కోరుతున్నది.

ఈ 7 అంశాల ప్రణాళికను రష్యన్ విదేశాంగశాఖ మంత్రి ఆండ్రీ విషిన్‌స్కీ ప్రతిపాదిస్తూ కొరియాలో పరిష్కారానికి సమితి చేసిన సూచనన్యాయసూత్రాలన్నిటికి విరుద్ధమన్నారు.

విషిన్‌స్కీ ఈ ప్రతిపాదనలు చేసినప్పుడు బ్రిటిష్ ప్రతినిధి, అమెరికన్ ప్రతినిధి తమ స్థానాల్లో వున్నారు. ప్రేక్షకస్థానాలు కిటకిట లాడుతున్నవి "అమెరికనులు యుద్ధగొండులు అమెరికన్లు దయాదాక్షిణ్యాలు లేకుండా కొరియాలో కమ్యూనిస్టు ఖైదీలనుచిత్రవధచేశారు. బ్రిటను, అమెరికా, ఫ్రాన్సులు యుద్ధతత్వాన్ని ప్రోత్సహిస్తున్నవి. ఉత్తర అట్లాంటిక్ కూటమికి మద్దతు చేస్తున్నవారు దురాక్రమణ చేసే సంకల్పం కలిగివున్నారు రష్యా శాంతిని కాముస్తూవుండ, అట్లాంటిక్ కూటమివారు దురాక్రమణ చేయాలని కాంక్షిస్తున్నారు. కొరియా యందలి అమెరికన్ సైనికాధికారులు విప్రక్రియలను వ్యాపింపజేసే అస్త్రాలను ప్రయోగించారు. అంతర్జాతీయ వైమన్యంకలిగించడంలో అట్లాంటిక్ కూటమి ముఖ్యపాత్ర వహిస్తున్నది. అమెరికా, బ్రిటను, ఫ్రాన్సు ప్రభుత్వాలు శాంతి విషయమై కబుర్లు చెప్పుతూ యుద్ధానికి అనుకూలమైన మన ప్రత్యాన్ని ప్రోత్సహిస్తున్నవి. ఇందువల్ల ప్రపంచ సమస్యలు శాంతియుతంగా పరిష్కారమవడానికి ఆటంకం కలుగుతున్నది' అని విషిన్‌స్కీ ఉపన్యసించారు.

యూరప్ రక్షణ వ్యవస్థ

ఫ్రెంచి రాడికల్ నాయకుల విమర్శ

లోండ్రా, అక్టోబరు 18: ఫ్రెంచి మాజీప్రధాని డలడీర్, పార్లమెంటు అధ్యక్షుడు హెరియట్ నేడిక్కడ ఫ్రెంచి రాడికల్ పార్టీ కాంగ్రెసులో యూరప్ రక్షణ వ్యవస్థను తీవ్రంగా విమర్శించారు. తూర్పు ఒప్పందంలోగడఉన్న మిత్రత్వాలను కూలదోసి జర్మనీ పునరాయుధధారణకు తోడ్పడుతున్నదని వారు నిరసించారు.

ఈవాయకుల ప్రసంగాన్ని చూసిన మీదట ఫ్రెంచి రాడికల్ పార్టీ ఈ ఒప్పందాన్ని బలపరచటం అసాధ్యమే అనిపిస్తుంది.

హెరియట్ పార్లమెంటు అధ్యక్షుడయినందువల్ల, ఒప్పందాన్ని ధృవపరుస్తూ ప్రభుత్వం ప్రతిపాదించే బిల్లు నెగటంకూడా కష్టమేనని భావించబడుతున్నది.

భారతదేశ అభివృద్ధికి నాల్వే సాంకేతిక సహాయ ఒప్పందం

సమితి చరిత్రలో నూత్న అధ్యాయమని లీ ప్రశంస

యునైటెడ్ నేషన్స్, అక్టోబరు 17 'సమితి, ఇండియా, నార్వేలు నేడు వెనకబడివున్న దేశాలకు సహాయం చేయడానికి అయినపద్ధతిక్రింద ఒక ఒప్పందం కుదుర్చుకున్నవి దానిమీద సంతకాలు చేసాయి.

సమితి సాంకేతిక సహాయంక్రింద అతిమాత్ర కార్యకలాపంగా యీ ఒడంబడిక యేర్పడుతున్నది. సమితి శాశ్వతప్రతినిధి, తక్కిన రెండు దేశాల ప్రతినిధులు నేడు సమితి కార్యాలయంలో ఇందునిమిత్తమై జరిగిన ప్రత్యేక మహోత్సవసందర్భంలో దీనిమీద సంతకంచేసారు.

ఈ ఉత్సవానికి సమితికార్యదర్శి లీ, నార్వేప్రతినిధి హాన్స్ ఎఫ్ కెక్, భారతప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ హాజరైనారు. ఇప్పుడు ప్రారంభమైన ఈ కొత్తపద్ధతి సహాయవిధానం ఫలవంతం అయి, ఇంకా ఎన్నో దేశాలు యీ మార్గాన్ని అనుసరించగల అవకాశం ఏర్పడుతుందని, నార్వే యీ విషయంలో ముందడుగు వేయడం తనకు గర్వకారణమని సమితి కార్యదర్శి లీ ఈ సందర్భంలో ఒక చిన్న ప్రసంగం చేశారు

ఈ ఒడంబడిక సమితి చరిత్రలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమైనదని; ఇంతవరకు ఎప్పుడూ ఇట్టి ఒడంబడిక జరిగివుండలేదనీ ప్రపంచ ప్రజల స్వేచ్ఛా సమతత్వానికి ఇది చిహ్నమని ఇండియా ప్రతినిధి శ్రీ దయాళ్ అన్నారు.

ఈ ఒడంబడిక ప్రకారం నార్వే ఇండియాకు ఉచితంగా సాంకేతిక సహాయం చేస్తుంది. యంత్రసామగ్రి మొదలైనవాటిని సమకూరుస్తుంది. ఆ సహాయాన్ని సమకూర్చినందుకు అయ్యే ఖర్చును నార్వే ప్రజలు భరిస్తారు. ఇండియా ఆర్థికాభివృద్ధికి దోహదం ఇచ్చేందుకు ఈ స్కీము ఈ ఒడంబడికను అనుసరించి అమలు జరుగుతుంది.

అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం సవరణ

బ్రిటన్, కెనడాల సూచన

జెనీవా, అక్టోబరు 18: అంతర్జాతీయ వాణిజ్యవ్యాపార సుంకాల ఒప్పందంలోకొన్ని అంశాలను పరిశీలించటానికి అనేక దేశాలు సుముఖంగాఉన్నట్లు బ్రిటన్, కెనడాలు సూచన చేసినట్లు నేడు తెలియవచ్చింది.

ఎగుమతి పన్నులకు సంబంధించిన అంశంమీద విమర్శ ఎక్కువగాఉన్నది. దీనికింద అదనపుపంటలకు అమెరికా ప్రభుత్వం పన్నులు విధించి ఆ వారకు వాటిధరలను అంతర్జాతీయ ధరలకన్నా తగ్గించి, యిస్తుంది చేయిస్తున్నది. ఈ విషయమై ఎక్కువ కంట్రోలు అవసరమని బ్రిటన్ భావిస్తున్నది. హవానా ఒప్పందాన్ని తిరగరుచేసే నేడు సందర్భంలోనే బ్రిటన్ ఈ విషయమై హెచ్చరించినట్లు బ్రిటిష్ ప్రతినిధి జాన్ లెక్లీ నేడిక్కడ జరిగిన అంతర్జాతీయ వాణిజ్యవ్యాపార సుంకాల ఒప్పందపు సమావేశంలో ఉద్ఘాటించారు.

బ్రిటన్‌దగ్గర కోటిపౌన్లు దిగుమతికి చైనా సిద్ధం

లండన్, అక్టోబర్ 18: తన పారిశ్రమికులకూ, ప్రజా సరకార్యక్రమాలకూ కోటిపౌన్లధరచేసే యంత్రసామగ్రినికొనటానికి చైనా సిద్ధంగా ఉన్నదని లండన్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిలేషన్ నేడు ప్రకటించింది.

రూపాల్ ఆర్థిక మహాసభ ఫలితంగా ఉభయదేశాల మధ్యనూ ప్రారంభమవుతున్న వ్యాపార లావాదేవీలలోఇప్పటికి 40 లక్షల పౌన్లవరకు కోసం బ్రిటిషుకం పనీలకు చైనా ఆర్డర్లు ఇచ్చిందని ఈ సంస్థ వెల్లడించింది. చైనా కొంతా బ్రిటన్ దగ్గర కొనటానికి సిద్ధంగా ఉన్నదనీ, అయితే ఇతరచోట్ల అమ్ముడుపోని పరుకులను పంపాలని ప్రయత్నిస్తే మటుకు వ్యాపారం వృద్ధి చెందదనీ, ఈ విషయమై బ్రిటిషు ప్రభుత్వ వైఖరి మారాలనీ ఆ సంస్థ హెచ్చరించింది.

జకర్తాలో ప్రశాంత పరిస్థితి

రాజకీయ విప్లవం జరగలేదని ఉద్యోగి ప్రకటన

జకర్తా, అక్టోబరు 18: పార్లమెంటును రద్దుచేయాలని నిన్న జరిగిన ప్రదర్శనల అనంతరం నేడు ఇండోనీషియన్ రాజధాని జకర్తా ప్రశాంతంగా వున్నది. పార్లమెంటుపథి నేడు జరగలేదు. గతరాత్రి నిర్బంధించబడిన సభ్యులను ప్రభుత్వంవారి పుత్రులు సమసరించి నేడు విడుదల చేశారన్న పరిస్థితి యింకా విషమంగానే వున్నదని ఒక ప్రభుత్వాధికారి అన్నాడు.

"నిన్న జరిగింది రాజకీయ విప్లవం కాదు. సైన్యము ప్రభుత్వానికి విధేయంగావున్నది. ఒకవైపున ప్రభుత్వానికి మరొకవైపున అధ్యక్షు ఉపాధ్యక్షులయిన డా॥ సోకార్నో, డా॥ సువాస్కుడ్ కూటాగారలకు మధ్య చిన్నమీతి సంబంధాలు యేర్పడివున్నాయి. కష్టాలను తొలగించ వీలవుతుం దనడానికి సూచనలు వున్నాయి," అని తన ప్రభుత్వాధికారి అన్నాడు.

విదేశాంగమంత్రి కొద్దిరోజులలో సమితి సర్వసభ్య సమావేశానికిగాను న్యూయార్కు వెళ్లనున్నాడు.

నిన్న నేడు వేల ప్రజలు వీధులలో సుమిగూడి పార్లమెంటును రద్దుచేయాలని గగ్గోలు పెట్టడంతో అల్లరులు ప్రారంభమైనవి. జనసమూహము డచ్ సైనికమిషనరు నివాసగృహమువందలి డచ్ పతాకను క్రిందికిదించివేసిపారేశారు. పార్లమెంటు సమావేశమయ్యే హాలుకు నష్టం కలుగజేశారు. అందుకై సైనికులను, టాంకులను రప్పించారు

ప్రభుత్వంవారు 9 గంటలకు కర్ఫ్యూ వుత్తరువును అమలుచేశారు. కనుకనంటే యెక్కువమంది ఒకచోట సమావేశం కాకూడదని ఉత్తరువు చేశారు. సోమవారమునుంచి కాక నేటినుంచే పార్లమెంటుకు సెలవు యివ్వాలని నిర్ణయించారు.

నిన్న పార్లమెంటు సభ్యులను అరెస్టు చేసింది వారి రక్షణకోసమేనని ఇండోనీషియన్ వార్తాసంఘం 'ఆంటారా' నేడు-ప్రకటించింది. నిన్న అల్లరుల వల్ల తెగిపోయిన సెదర్లాండ్సు-ఇండోనీషియా టెలిఫోను, టెలిగ్రాఫ్ సంబంధాలు నేటినుండి తిరిగిమామూలుగా నెలకొన్నవి.

దక్షిణాఫ్రికాలో దొమ్మీ

పోర్ట్ ఎలిజబెత్, అక్టోబర్ 18: నేడిక్కడ ఆఫ్రికన్లు దొమ్మీ చేసి న్యూ బ్రైటన్ అనే రైలుస్టేషన్‌ను నాశనం చేసినందువల్ల పోలీసులు కాల్పులు జరిపారు. కాల్పులవల్ల ఇద్దరు ఆఫ్రికన్లు గాయపడ్డట్లూ, ఒక పోలీసు రాతిదెబ్బతిన్నట్లూ తెలుస్తున్నది.

స్టేషన్‌లో చాలా భవనాలు కాలినవనువని. సాయుధపోలీసులు కాపలా కాస్తున్నారు.

పర్షియా బ్రిటన్ తెగతెంపులకు అమెరికా విచారం

ప్రధాని మొసాదిక్‌తో అమెరికన్ రాయబారి హెండర్సన్ సమావేశం

టెహరాన్, అక్టోబరు 18. అమెరికన్ రాయబారి లాయ్ హెండర్సన్ నేడు పర్షియాప్రధాని డా॥ మొసాదిక్‌తో 45 నిమిషాలు సంభాషించారు "పర్షియా-బ్రిటన్ రాయబార సంబంధాల విచ్ఛేదసమయమున తన ప్రభుత్వ వైఖరిని స్పష్టీకరించడం అవసరమని లాయ్ హెండర్సన్ ఉద్దేశించి ఈ సమావేశం జరిపారు.

బ్రిటన్ శుట్టకడపట పంపిన లేఖలోని అంశాలను డా॥ మొసాదిక్, లాయ్ హెండర్సన్ గారలు పరిశీలించారు. కాని ఈ సంభాషణలవల్ల ఉభయ ప్రభుత్వాల వైఖరిలో మార్పేమీ కలగలేదు, అని అమెరికన్ రాయబారివర్గకార్యాలయ ప్రతినిధి ఒకరు తరువాత తెలిపాడు.

బ్రిటన్‌తో సంబంధాలను తెగతెంపులు చేసుకొనే పర్షియన్ నిర్ణయానికి అమెరికా ప్రభుత్వ పంతాపాన్ని హెండర్సన్ వలిబుచ్చినట్లు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది.

బ్రిటన్‌తో సంబంధాలు తెగతెంపులు చేసుకుంటే పర్షియన్ నిర్ణయానికి అమెరికా ప్రభుత్వ పంతాపాన్ని హెండర్సన్ వలిబుచ్చినట్లు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది.

బ్రిటన్‌తో సంబంధాలు తెగతెంపులు చేసుకునే తీర్మానాన్ని అమలు చేసే విషయమై పర్షియన్ ప్రభుత్వం చేటెర్రాతి నిర్ణయాలు చేస్తుందని ఇరాన్ విదేశాంగమంత్రి తెలిపాడు

బ్రిటన్‌లో పర్షియా ప్రతినిధి

స్వీడిష్ రాయబారి

స్టాక్‌హోం, అక్టోబరు 18: బ్రిటనులో తమ యోగక్షేమాలను కనిపెట్టి వుండాల్సిందని పర్షియన్ ప్రభుత్వం కాపించిన ప్రార్థనను స్వీడన్ అంగీకరించిందని నార్వేజియన్ మంత్రివర్గం చెటెర్రాతి ప్రకటించింది.

సమితి సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుని రూలింగు ఓటమి

న్యూయార్కు, అక్టోబర్ 18 నిన్న రాత్రి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సభ తన చర్చనీయాంశాల్లో దక్షిణాఫ్రికా సమస్యను చేర్చినప్పుడు ఒక వివాదం జరిగింది. ఆ సమస్యను చర్చించే అధికారం సమితికి లేదని దక్షిణాఫ్రికా ప్రతినిధి వాదించగా, అధ్యక్షుడు పియర్సన్ (కెనడా) సమితి ముందుగా ఆ సంగతిని తేల్చి, ఆపైనకనే అసలు అంశాన్ని చర్చనీయాంశాల్లో చేర్చేవిషయమై చర్చించాలని రూలింగు ఇచ్చాడు.

కాని ఈ రూలింగును సవరాడు తోసివేశాడు. ఈ రూలింగుద్వారా సమితి అధికారాలనే తగ్గించటానికి పియర్సన్ ప్రయత్నిస్తున్నట్లు సోయట్ ప్రతినిధి విషిన్‌స్కీ తీవ్రంగా విరసించారు. పశ్చిమ రాజ్యాలన్నీ పియర్సన్ రూలింగును సమర్థించినప్పటికీ ఫలితం లేకపోయింది.

ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక.

సంక్రాంతికి ప్రత్యేక సంచిక, కథల పోటీ

ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రిక సంక్రాంతి ప్రత్యేక సంచికకు (14-1-1953 వ తేదీ సంచిక) గ్రామీణజీవనం ఇతివృత్తంగాగల కథల పోటీ ఏర్పాటు చేయబడింది పోటీకి రచనలను పంపేవారు "ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రిక సంక్రాంతి సంచిక కథలపోటీకి" అని స్పష్టంగా కవరుపైననో లేక కథతోచేర్చిన పేరేపీటీపైననో వ్రాసి, మా కార్యాలయానికి డిసెంబరు 1 వ తేదీలోపుగా చేరేటట్లు పంపాలి సంక్రాంతికి ఇతర రచనలను చిత్రాలను ఫోటోలను పంపదలిచిన వారుకూడా డిసెంబరు 1 వ తేదీలోపున పంపాలి. ఇతర వివరాలకు సచిత్రవారపత్రిక 15-10-52 వ తేదీ సంచికచూడండి

సంపాదకుడు

రహస్యప్రదేశంలో కెన్యా ఆఫ్రికన్ నాయకుని నిర్బంధం

ఆర్డినెన్సులపట్ల తూర్పు ఆఫ్రికా భారతీయ కాంగ్రెస్ నిరసన

న్యూఢిల్లీ, అక్టోబరు 16: తూర్పు ఆఫ్రికాలోని ఆఫ్రికన్ ప్రజానాయకుడు జోమో కెన్యాగారిని కెన్యాప్రభుత్వాధికారులు రహస్యంగా అరెస్టుచేసి, ఒక రహస్య స్థలంలో నిర్బంధించి ఉంచినట్లు వేరు సైగోబీ నుంచి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. 30 సం॥ లనుంచీ ఆఫ్రికన్ల ప్రధాన నాయకుడుగా ఉన్న ఈయన గత బుధవారం నాడు అకస్మాత్తుగా మాయమయినారు.

ఈయన నిర్బంధాన్ని గురించి కాశీ, ఢిల్లీ కాంగ్రెస్ కెన్యా ప్రభుత్వం ఏమీ ప్రకటించలేదు. ఈ నిర్బంధం తూర్పు ఆఫ్రికాలో ప్రబలియున్న జాతి విద్వేషాలు విభావాన్ని నిరూపిస్తున్నట్లు ఇక్కడ భావించబడుతున్నది.

కొన్ని నెలలముందే కెన్యాలో, ముఖ్యంగా సైగోబీ ప్రాంతాలలో ఆఫ్రికన్లు దౌర్జన్య చర్యలకు దిగారు మొదట్లో ఇవి భారతీయులమీదా, వారి ఆస్తిపాస్తులమీదా జరిగినవికాని ప్రస్తుతం తూర్పుతీరం తెల్లజాతివాళ్ళు నివాసముంటున్నవి. ఈ దౌర్జన్యాలకు ప్రధాన కారణం ఆఫ్రికన్ల వారి ద్వేషమని కెన్యాలోని అభిజ్ఞవర్గాలు చెప్పుతున్నారు

కెన్యాలోకల్లా అతి సారవంతమయిన భూములు ఐరోపియన్ ప్రాంతాల్లో ఉన్నవి. అక్కడ ఉన్న 70,04,436 ఎకరాలలోనూ 60,01,665 ఎకరాలు పొనలేకుండా పడిఉన్నవి. అయినప్పటికీ కెన్యాప్రభుత్వం ఆ భూమిని ఆఫ్రికన్లు పాను చేసుకోవడానికు వీలులేదని శాసనం చేసింది. అసలు దేశవాసులయిన తమకే భూమి లేకపోవడం చేసిన ఈ శాసనాలకు ఆఫ్రికన్లు తీవ్రమైన పరిణామాలుంటాయని అనుకున్నారు. ఆఫ్రికన్లలో అరేతకంగేకూడా ఎక్కువమంది నిరుద్యోగంవల్ల పట్టణాలవద్దగేరికి చేరుతున్నారు. అక్కడ వీరుద్యోగంతో హాటుగా, ఆకలి తక్కువకూలీ, విపరీతమయిన ధరలుకూడా ఉన్నవి. ఈ విధంగా భూధపతి ఆఫ్రికన్లు 70 శాతంపైగా ఒక్క సైగోబీలోనే ఉన్నారు.

ఈ దౌర్జన్యవాదాన్ని పాటుగాకేసు కుని ఆఫ్రికన్లను పూర్తిగా అణిచివేయటానికి తెల్లజాతి కలసదార్లు ప్రయత్నిస్తున్నారు. జార్జ్ వ్యాలను గురించి అతిశయోక్తులతో ప్రచారం చేసి, కెన్యా ప్రభుత్వాన్ని గల్లంతుపెట్టి, కఠినచర్యలు తీసుకునేటట్లు చేస్తున్నారు సైగోబీలో కర్ఫ్యూ ఉత్తరులు, కోయిసాంగి అరెస్టు ఈమధ్యనూ జరపరుస్తున్నవి

తూర్పు ఆఫ్రికా భారతీయ కాంగ్రెసు ఇటీవల కనుమూలో సమావేశమై, అన్ని పత్రికలనూ, అన్ని ఆఫీసులను రిజిస్టరు చేసుకోవాలనీ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సులనునిరసించింది ఆఫ్రికన్ల న్యాయమయిన రాజకీయాలకు తాము ఆనుకూలమే కానీ, అయితే అహింసా మార్గంలో మాత్రమే అభివృద్ధి సాధ్యం కనుక దౌర్జన్యవాదాన్ని ప్రతిఘటించాలని తీర్మానించింది.

బెవానుకు అల్టిమేటం

లండన్, అక్టోబరు 16: బ్రిటిషు లేబర్ పార్టీ వామపక్ష నాయకుడు బెవాన్ తన గ్రూపును రద్దుచేసి ఇతర లేబర్ సభ్యులమీద విమర్శలు కట్టిపెట్టవలసిందిగా కోరుతూ ఆయనకు అల్టిమేటం ఇవ్వటానికి లేబర్ పార్టీ నాయకులు నేటిరాత్రి నిశ్చయించారు

అట్లీ ప్రభృతులు దీనిని ఒక తీర్మాన రూపంలో తయారుచేసి, రాబోయే పార్లమెంటరీ లేబర్ పార్టీసమావేశంలో ప్రతిపాదించ దలచారు. ఈ తీర్మానం అందులో ఓడిపోతే అట్లీ మొదలైన పాత నాయకులరితో రాజీనామా ఇస్తారని తెలుస్తున్నది.

కొరియా యుద్ధస్థితిపై సమితికి నివేదిక

10 లక్షల కమ్యూనిస్టు సేనలు ఉన్నట్లు ప్రకటన

ఐక్యరాజ్యకార్యాలయం, అక్టోబరు 18: కొరియాలోని ప్రస్తుత మిలిటరీ పరిస్థితి గురించిన్నీ, గడచిన 3 నెలలుగా, కమ్యూనిస్టులతో తాము జరుపుతున్న రాయబారాలను గురించిన్నీ, ఐక్యరాజ్య సైనిక కార్యాలయం జనరల్ అపెంబ్లీకి ఈ వేళ ఒక నివేదికను సమర్పించింది.

కొరియాలో ఇప్పుడు సుమారు 10 లక్షల కమ్యూనిస్టు సైన్యం—ఇందులో దాదాపు 4 లక్షలమంది చైనీయులే—మోహరించబడి వున్నట్లున్నదనీ, ఈ కమ్యూనిస్టు సైన్యాలు బలగాలు పరిచినట్లు కాక, గాఢమైదుర్భేద్యమైన వ్యూహాలక్రింద విన్యసింపబడి వున్నట్లున్నదనీ ఈ నివేదికలో పేర్కొనబడింది. కమ్యూనిస్టు సైన్యాలు పుష్కలంగా శతఘ్నులు టాంకులేకాదు 3 వేలకుపైగా ఆధునిక జెట్ విమానాలుకూడా సజ్జీకరించుకొని వున్నట్లు తెల్పబడింది. అనంతరం యుద్ధ విరమణ రాయబారాల విషయం ఎత్తుకొని, యుద్ధ విరమణకు అష్టాంగ సూత్ర ముఖ్య సమస్య యుద్ధ ఖైదీల సమస్యే! యుద్ధ ఖైదీలకు అంగీకారం అయినా కాకపోయినా పరే అందరినీ స్వదేశానికి పంపివేయాలనికమ్యూనిస్టులు కోరుతున్నారు. ఇరవైకు ఐక్యరాజ్యాలు అంగీకరించటంలేదు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రణాళికను అనుసరించి తమ సమస్యను పరిష్కరించడానికి ఐక్యరాజ్యాలు అనేక ప్రతిపాదనలు చేశాయి కాని అన్నిటినీ కమ్యూనిస్టులు నిరాకరిస్తూ వచ్చారు. యుద్ధవిరమణ రాయబారాలు ప్రస్తుతం వాయిదాపడ్డాయేగాని విరమించ బడలేదు." కొరియా అధ్యక్షుడు సింగ్మన్ రీ ఎన్నికలకుపూర్వం ప్రజల స్వాతంత్ర్యాన్ని అరికట్టివేయడానికి ప్రయత్నించి పట్టుబడ్డ ప్రజాస్వామ్య విధానాలను కొంతవరకు భంగించినట్లున్నదనీ, ఐక్యరాజ్యసమితి కమిషనరయిన జేకే ఆరోపణచేసింది. ఇప్పటికీ కొరియాలో ప్రజాస్వామ్యం సుస్థిరంగా నెలకొన్నట్లు విశ్వసించడానికి వీలులేదనీ, ఈ విషయమై తమమనస్సు లోన ఆందోళన యింకా పూర్తిగా తొలగిపోలేదనీ కమిషన్ తెలియజేసింది.

(ప్రభుత్వాలు ఒక దేశం నుంచి ఒక దేశానికి పౌరుల్ని పంపుకోరే సంఘాలను పంపుకోవాలి.

రెండు, ధనికుల ఇళ్లవరుసలను పెద్ద పెద్ద జమీందారులు భూమిని స్వాధీనపరచుకొని, కాందిశీకులకు పునరావాసానికి కల్పించాలి.

మూడు, అభివృద్ధి ప్రాజెక్టులను వీలైనంగా అమలు జరపాలి.

నాలుగు, ఇండియా పాకిస్తాన్‌ల మధ్య పాసుపోర్టుపద్ధతిని ప్రవేశపెట్టటం భారత ప్రభుత్వానికి ఆంతరంగికమయినదిగా అయితే అయితే, ఈ విషయమై పాకిస్తాన్ ప్రభుత్వంతో పునః సంప్రతింపులు జరిపి ఒక నిర్ణయానికి వచ్చేటట్లు చేయడానికి ప్రయత్నించాలి. అంతే కాని ఒకపద్ధతి అమలులోకి వచ్చేదాకా పాసుపోర్టు లేని తరగడోడికం ఏందుకనీ ఈ పేచీ పడిపోవడం కూడదు

ఆయితే, పాకిస్తాన్‌లో ఆర్థికసంపత్తి ఘనత తెలియజేశారనీ, పాకిస్తాన్ మీద విజయాలు సాధించి ఆక్రమించుకొని వున్నట్లు చెప్పే కథనాలను ప్రభుత్వం పెడచెవిని పెట్టాలి.

ఈ విధంగా అందరికీ సంతృప్తి అయినదిగా ప్రధానమంత్రి పండిట్ నెహ్రూతో చర్చించి పత్రికా సంపాదకులను కలుసుకొని వారితో సుమారు 75 నిముషాలసేపు ఇష్టాగోష్ఠిగా వివిధ విషయాలనుగురించి చర్చ జరిపారు. పశ్చిమ బెంగాలు గవర్నరు డా॥ కాట్జూగారు, పండిట్ నెహ్రూతో కలసి న శ్రీ మతి ఇందిరాగాంధి నియోజకవర్గమనుకు వెళ్ళి కాందిశీకులను పరామర్శించి వచ్చింది.

నెహ్రూ ప్రశంస

[1 వ పేజీ తరువాయి]

కాని, వీటిని తక్షణం పరిష్కరించే మార్గాలు చూడడంలో మనం తప్పటడుగు వేసి సమస్యలను మరింత క్లిష్టంచేసే అవకాశమున్నది. సాధ్యమైనంత త్వరలో మనం ప్రతిక్రియలు చూడాలి. కాని విషమస్థితులైనా ప్రశాంతంగా ఉండేటట్లు చేయడం మన బాధ్యత. పశ్చిమ బెంగాలు ప్రభుత్వపునరుద్ధరణకాళావారి పై గొప్ప బాధ్యత పడింది. ఈ బాధ్యతను వారు ప్రశంసనీయంగా నిర్వర్తిస్తున్నందుకు ప్రశంసార్హులు. కలకత్తా మహానగరి వాసులు శాంతి నిరతులుగా వుండాలి. ఇక్కడ నేను కొద్దికాలము వున్నప్పటికీ వారు నూతనబలం కలిగింది. ముఖ్యంగా కలకత్తా ప్రజలకు నేను కృతజ్ఞుడను. కలకత్తాలో శాంతి, మిత్రభావము నెల్లివిరిసి వున్నది. ప్రాచీన కాలంలో భారతదేశం ఉపశాంతి సందేశాన్ని యావత్ ప్రపంచానికి అందజేసింది. ఇకముందు గూడా ఈ సందేశము నే అందజేస్తుందని ఆశిస్తున్నాను."

'ఎక్కువ జీతాలివ్వాలంటే పన్నులు పెంచాలి'

స్వల్ప వేతనాల ప్రభుత్వోద్యోగుల సమావేశంలో ముఖ్యమంత్రి రాజాజీ హితవు

మదరాసు, అక్టోబరు 19: "ఒక మనిషి చేసే పనినే ఈనాడు పదిమంది చేస్తున్నారు సిబ్బంది తలబరువై ప్రభుత్వ నిర్వహణ కష్టశాధ్యమై పోయింది. వీరందరికీ జీతాలు ఇవ్వక తప్పదు. ఎక్కువ జీతం ఇవ్వాలంటే పన్నులను పెంచవలసి వుంటుంది. ఇప్పటి పన్నులభారం ఎక్కువ అయిందని అందోళనగా వుంది. కనుక మీ కష్టనిష్ఠురములను ఏకరువు పెట్టటంతో తృప్తిపడక ప్రజలకు ఎక్కువగ పన్ను చెల్లించవలసిన అవసరమును నచ్చజెప్పాలి, అదీగాక సిబ్బందిని తగ్గించే విషయములో కూడ ప్రభుత్వంతో సహకరించాలి," అని ముఖ్యమంత్రి శ్రీ సీ రాజగోపాలాచారి ప్రభుత్వ తక్కువ జీతం కార్కిల మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

రాజాజీతోపాటు ఈ ఉదయం జరిగిన చెన్నపట్నం ప్రభుత్వ తక్కువ జీతం కార్కిల మహాసభకు శ్రీ పీ. ఆర్. రామస్వామి యం. యల్. ఏ. అధ్యక్షుడు వహించారు.

సమర్థ కార్యక్రమ సభకు చెందిన సమారు యం. జానకి యం. ఏ. కీర్తన గీతాలు పాడిన తరువాత ముఖ్యమంత్రి సభను ప్రారంభిస్తూ ఇల్లా అన్నారు. "నన్ను ఎందుకు ఈ సభకు ఉపక్రమించమని కోరారో తెలియకుండావుంది. అయినా మిమ్మల్ని అదరిసి మీకు అవందించిన పన్నుల విషయమై ఆహ్వానించినందుకు పన్నుల మూలంగ వస్తున్నది. మీకు పన్ను బాధ లేదు ఆదాయంతో హాయిగా గంతులేస్తూ క్రింద పోతోందని అనేవారున్నారు. ఖర్చు అయినా భరవా లేదు. అది సద్వినియోగమే. మన దేశములో పరిస్థితి తక్కువ అవుటవల్ల ఒకరికొకరికి కొరవలి వుంటుంటవలని విస్తృతి ఎక్కువగ పెరుగవలసి వస్తున్నది. అందరికీ జీతాలు ఇవ్వాలి. జీతము తగ్గించటం కష్టం కాబట్టి పెంచితే కొరతకా పరతో పిస్తారు నీజమే. పారిశ్రామికాభివృద్ధికు పన్ను హెచ్చుచేయాలి. పన్ను హెచ్చుటకు, ఖర్చు తెరుగుదలకు అవకాశం లేకుండా వుంటోంది. సిబ్బందిని తగ్గించుటకు వీలు లేకుండా కొనసాగుతూ కంటే ఎక్కువ సిబ్బందిని వుంచుకోవలసి వస్తోంది వున్న వారికి తృప్తికరముగ ఇచ్చుటకు వీలు లేకుండా వుంది. మీకు ఒక రూపాయి హెచ్చిస్తే ప్రభుత్వానికి కొన్ని లక్షలు ఖర్చు అవుతుంది. ఆరూపాయి మీకు ఎలాగుకన పనికి రాదు వృథా ఖర్చు అయి పోతుంది. 4 లక్షలకు తక్కువ ఇవ్వమని అడిగారు. అందువలన మనము అరకోటి అవుతుంది. మీ ప్రభుత్వోద్యోగి చూస్తుంటే ఆనందమూ మీకు ఏమీ సహాయం చేయలేక పోతున్నందుకు మనో వేదనగ వుంది. ప్రభుత్వమును జాగ్రత్త నిర్వహించవలసి వుంది. మీ కష్టములు మాకు ఎల్లరకూ తెలిసినవే. ధరలు పెరిగిపోయాయి. ఖర్చు అధికమైంది. ఆఫీసుల్లో ఇంతమంది కాకపోతే సిబ్బంది వుండవలసిన అవసరం లేదు. అయితే తీసివేస్తే మీకు కష్టము. ప్రభుత్వఖర్చును తగ్గించుటకు యోచించవలసివుంది. రు. 100 లు ఖర్చు కట్టే వారిని 2 ఆణాలు ఇవ్వమంటే ఇబ్బందుల్లో బాధపడుతుంటే పన్ను వేయవద్దనే అంటున్నారు. జనుల్ని యజమానులుకూడా యిల్లా కేకలు పెడుతున్నారు. ప్రభుత్వ వ్యక్తి కేసులు ఈ అవకాశమును తీసుకొని ఎంతో వ్యతిరేక ప్రచారం చేయాలో అంతా చేయు మన్యమీంగూడు. జాగ్రత్తగా కెడ్ ఉద్యోగులకు ఇచ్చిన సౌకర్యాలను ఇప్పించాలని కోరారు మీరు అడగక పూర్వమే జాగ్రత్తగా కెడ్ ఉద్యోగులంటే మీరు కనుక పిల్లలకు చదువు చెప్పించుకోవాలని కోరుతున్నాను. వైద్య సౌకర్యాలను గూడ పొందవచ్చును. సిబ్బందిని తగ్గించి వున్న వారికి సౌకర్యాలను ఎక్కువ చేయుటకు మీరంతా ప్రభుత్వానికి తోడ్పడాలని కోరుతున్నాను. ఇప్పుడుసిబ్బందికి ప్రభుత్వసమధ్య ఆన్యోన్య భావం ఎక్కువగ వున్నా, ధరలు ఖర్చు పెరిగి కుటుంబ నిర్వహణ కోరకు ఎక్కువ అయినందున తృప్తి తక్కువగా వుంది. మీరంతా సుఖంగ సౌభాగ్యవంతులుగా వుండాలని భగవంతుని ప్రార్థిస్తూ వున్నాను. మీకందరికీ ఇదేనా ఆశీర్వచనములు.

జార్జి పీ. ఎస్ పీ. అయ్యర్ మాట్లాడుతూ కేవలం ధనము కే ప్రభావంగ ఎందుకు చేస్తున్నపని పాల గౌరవమై బదిగా భావించి పంతో పంగా కాలం గడపవలదని కోరారు.

శ్రీ పీ. ఆర్ రామస్వామి అధ్యక్షోపన్యాసం చేస్తూ మీరు కోరినట్లు రు 50 ల జీతము రు. 25 ల కనుపు భత్యం రు. 12 ఇంటఅద్దెకింద ఇమ్మటకు, పై అధికారులతో సంచారం వర్తించినప్పుడు ఇచ్చే బత్తాను 12 అణాల నుండి 1-8-0 పు పెంచటకు కేంద్రం సుముఖంగా వుండాలని, రాజాజీ మంత్రివర్గము తెరకాలను వుండాలని ప్రార్థించాలని అన్నారు.

మధ్యాహ్నం మరల సమావేశమై తీర్మానములపై చర్చ చేశారు.

కోటమీదు సత్యాగ్రహ విరమణ

పొట్టి శ్రీరాములుగారి ఉపవాస దీక్ష ప్రారంభం

మద్రాసు, అక్టోబరు 19. నెల్లూరు పట్టణ సమస్యా పరిష్కారతకోసం ఆంధ్రరాష్ట్ర స్థాపనకోసం పొట్టి శ్రీరాములుగారు నేడు శ్రీ బులుసు పాంబయా త్రిగారి ఇంట్లో ఆమరణ ఉపవాసదీక్ష ప్రారంభించారు. శ్రీరాములుగారు దీక్ష ప్రారంభించాక కోటబట్టి కోటమీదు సత్యాగ్రహం అక్కరలేదని స్వామి సీతారాంగారు మద్దిపట్ల కృష్ణ వేణమ్మగారికి ప్రకారం అందువల్ల సత్యాగ్రహం ఆపివేసి, శిబిరాన్నుకూడా మూసివేశారు.

దక్షిణ పెన్నారుపై ఆనకట్ట

శాసనసభ్యుల విజ్ఞప్తి

మదరాసు, అక్టోబరు 19. శ్రీ పి. యం. మునిస్వామి నాయుడు యం. యల్. ఏ, శ్రీ పీ. ఆర్ వరసింహం యం. పీ. గార్లు నెల్లూరుజిల్లాలో దక్షిణ పెన్నారుపనిమీద సోమవారమల్లి, కొడియూరు లలో పర్యటించి తమ విజ్ఞప్తిని మరొకసారి ప్రభుత్వానికి పంపారు. ఈ ఆనకట్టవల్ల నిర్మాణంవల్ల నెల్లూరు జిల్లాలోనూ కొంతకాలం 7 వేల ఎకరాలు సాగుకాగలదనీ నిర్మాణంలో సహకారం చేయుటకు ప్రజలు సిద్ధంగా వున్నారని కూడా వారు విజ్ఞప్తిలో తెలియజేశారు. దీనిని గురించి వెంటనే పరిశీలన చేయించుటకు ఛీఫ్ ఇంజనీరు అంగీకరించారనికూడ తెలుస్తున్నది.

లండన్, అక్టోబరు 17: భారత భూభాగంమీద బ్రిటిష్ సేనలతో కూడ్రాలను క్రిమినల్ చేయటం మాను కోవాలన్న ఇండియా కోరికను బ్రిటన్ మన్నించదలచిందని కామన్వెల్తు వ్యవహారాల పార్లమెంటరీ అండర్ సెక్రటరీ జాన్ పాస్టర్ నేడు కామన్సులో చెప్పారు.

బుడమేరు ప్రాజెక్టు

మద్రాస్ప్రభుత్వశిఫార్సు

పబ్లిక్‌వర్క్సుమంత్రి రంగారెడ్డిగారి ప్రకటన

విశాఖపట్టణం, అక్టోబరు 19: మదరాసు పబ్లిక్ వర్క్సుమంత్రి ఎన్ రంగారెడ్డిగారు, యీ వారం యీక్కడ మీటింగులో సంభాషిస్తు, పంచవర్ష ప్రణాళికలో చేర్చబలసినదిగా, మదరాసు ప్రభుత్వం శిఫార్సు చేసిన 11 ప్రాజెక్టులలోనూ, బుడమేరు, గండికోట, కృష్ణా పెన్నారు ప్రాజెక్టులు ఉన్నట్లు జ్ఞాపకమని చెప్పారు.

రంగారెడ్డిగారు, శ్రీకాకుళం, విశాఖపట్టణాలలో పర్యటన ముగించుకొని, యివాళ యీక్కడినుంచీ మీదటనుండి మద్రాసుకు బయలుదేరారు.

తరతరాసా ప్రాజెక్టువిషయం ప్రస్తావిస్తు, యీ ప్రాజెక్టు పర్యాప్తి యింకా పూర్తికాలేదని తరువాత, దీనిని, ప్లానింగు కమీషనుకు శిఫార్సు చేసిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చవలసి వీలు కాలేదని చెప్పారు.

వంతిరికొండ ప్రాజెక్టువిషయం చెబుతూ వంతిరికొండ ప్రాజెక్టు సంబంధించిన స్కీముగాని, ప్లానుగాని రాష్ట్ర ప్రభుత్వం యెదుటలేదని, కాబట్టి ఈ ప్రాజెక్టును పథకాలకు ప్రణాళికలో చేర్చుటకు శిఫార్సు చేశారా? లేదా? అన్న ప్రశ్న అప్రస్తుతమని అన్నారు.

ప్లానింగు కమీషనుకు శిఫార్సు చేయకుండా రాష్ట్రప్రభుత్వం, స్వంతి డబ్బుతో, ఏదో మేజరు ప్రాజెక్టుకాని ప్రారంభిస్తుందా అన్నప్రశ్నకు సమాధానమిస్తు, కోటియా.లకు పైబడినట్లయితే యీప్రాజెక్టుప్రభుత్వప్రారంభించక పోవచ్చునని రంగారెడ్డి గారు అన్నారు.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో, యిటీవల కురిసిన వర్షాలవల్ల రెండవ పంటకు కొరవలసినంత నీరు లభిస్తుందన్నారు. వర్షం మూలంగా పరిస్థితిలో కొంత మార్పు రావడం చేత, జిల్లాలో తమను నివారణ పనులకు 25 లక్షల రూపాయలు కావలెనని జిల్లా కలెక్టరు పంపిన నివేదికను, ప్రభుత్వం బట్టదాఖలు చేస్తుంటే! అని ఆడుగగా, కలెక్టరు జిల్లా పరిస్థితులు స్వయంగా తెలుసుకొన్న వ్యక్తి గనుక, ఆయన నివేదికను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించి, అవసరమైనచో చర్య తీసుకొంటుందన్నారు, మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు విషయం చెబుతూ, ఈ ప్రాజెక్టుపని డబ్బు లేక మందగించకుండా చేయబడిందని ప్రతిపక్షంవారు చేసిన విమర్శ అసత్యమని ఈ సదస్యత్వరకు కోట్టు మరలారు చేయబడినవి. 1956 సంలోనాలల్లా యీ ప్రాజెక్టు పూర్తి అయి ఉపయోగానికి రావలదని కోరారు. జిల్లా కలెక్టరు వి. కే. రావు, విజయనగరం ఎస్టేటు కలెక్టరు డీ. జయరాజ్, వి. ఎస్. కళ్యాణరావుగారులు, విమానాశ్రయంవద్ద మంత్రిగారికి పుష్పగుచ్ఛాలు యిచ్చారు.

పిల్లలకు దీపావళి విందు

మదరాసు, అక్టోబరు 18: వికారాబాదు పరిధి కిరణాలయమందు పాలోకు హూడ వరిదిలుమంది పిల్లలకు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశా గండీ లా జిల్లా పన ప్రాంగణంలో దీపావళి విందు చేశారు

పిల్లలకు గవర్నరు సమార్తె శ్రీమతి సత్యేంద్రప్రకాశాయన్ అతిథులు యీ క్రింద మిఠాయి, ఐస్ క్రీం మొదలయిన తీపిపదార్థాలను పంచిపెట్టబడినవి. గవర్నరుగారి కోరిక మనసరించి సేవా సమాజం యీ అల్పాహార విందు కు ఏర్పాట్లు చేశారు.

